నేటి దినపత్రిక **సూర్య**
www.suryaa.com
**అనంతపురం**
**శ్రీ సత్యసాయి**
సోమవారం, 06 అక్టోబర్ 2025
పేజీలు 9







## పనిచేయని ఆక్సిజన్..

**అత్యవసర వైద్య విభాగంలో పరిస్థితి దయనీయం**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**పట్టించుకోని అధికార యంత్రాంగం...**

**అత్యవసరంగా చేరితే ప్రాణాలు గోవిందా.. గోవిందా...**



# పేదల ప్రాణాలు.. గాలిలో దీపాలు..

**అనంతపురం, మేజర్ న్యూస్**

**నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పేదల ప్రాణాలు గాలిలో కలిసిపోయే గుండె పగిలిపోయే విషయాలు బహిర్గతం అవుతున్నాయి. అత్యవసర వైద్య విభాగంలో అత్యంత దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. అధికార దృష్టికి సమస్యలను తీసుకెళ్లిన కనీసం వాటిపై చర్యలు తీసుకోని దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. పేదల ప్రాణాలు అంటే అధికార యంత్రాంగానికి కనీస గౌరవం భయం లేని పరిస్థితి కనిపిస్తోంది. అత్యవసర వైద్య విభాగంలో వైద్యం కోసం చేరితే వారి ప్రాణాలు గోవిందా గోవిందా అని పోయే పరిస్థితి నెలకొంది.**

అక్కడి వైద్యులు మాత్రం తమకేమీ సంబంధం లేదని చేతులు దులుపుకోవడం తప్ప వేరే దారి కనిపించడం లేదు. ఇందుకు ప్రధాన కారణం సంబంధిత అధికార యంత్రాంగం మొద్దు నిద్రను మాత్రం వీడడం లేదు. ఎటు చూసినా నిర్లక్ష్యం తాండవిస్తున్న అధికారులు తమ ఏసీ గదులను మాత్రం వదలకుండా కేవలం అధికార దర్పంతో వ్యవహరిస్తున్నారు. అత్యవసర వైద్య విభాగంలో 18 కేవలం అంటే కేవలం 18 బెడ్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. నూతనంగా నిర్మిస్తున్న అత్యవసర వైద్య విభాగంలో గతంలో ఉన్న ఉన్నతాధికారి 40,000 అందుబాటులోకి తీసుకొచ్చేందుకు యుద్ధ ప్రాతిపదికన

మిగతా 3లో



## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**ఈనెల 06వ తేదీన కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ..**

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..**

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి **meekosam.ap.gov.in** (మీకోసం డాట్ ఏపీ డాట్ జివోవి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 06వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ. ఈనెల 06వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం

మిగతా 2లో






## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను
# వినియోగించుకోండి

▸▸ మొదటి పేజీ తరువాయి

జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు.

## జూనియర్ కళాశాలలో
## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక జూనియర్ కళాశాల నందు మొట్ట మొదటి సారిగా 2008 విద్యా సంవత్సరం నుండి 2010 వ విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూప్ లో విద్యనభ్యాసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం



అమరాపురం జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అప్పటి అధ్యాపకులు ఫిజిక్స్ అధ్యాపకులు కృష్ణయ్య, తెలుగు అధ్యాపకులు జగన్నాథ్, గణితం అధ్యాపకులు చలపతి రాజు లు ముఖ్య అతిథులుగా పాల్గొని పూర్వ విద్యార్థులు అందించిన షీల్డ్ తో పాటు వారి నుండి ఘన సన్మానాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల కలయిక ఒక మంచి అనుభూతిని ఇచ్చిందని కళాశాల ప్రారంభం నుండి ఇప్పటివరకు ఎప్పుడూ జరగని విధంగా మొట్ట మొదటి సారిగా ఇలాంటి కార్య్ర కమాన్ని నిర్వహించడం చాలా సంతోషదయకమన్నారు. ఈ కార్యక్రమంలో తదితర పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర నాయుడుకు ఘన సన్మానం



**కంబదూరు, మేజర్ న్యూస్ :** వైకాపా ముఖ్యనాయకులు మాదినేని ఉమా మహేశ్వర్ నాయుడుకు, వైకాపా కేంద్ర కార్యవర్గ సభ్యులుగా నియమించబడిన సందర్భంలో కళ్యాణ దుర్గం పట్టణం నందు ఉమన్న క్యాంప్ కార్యాలయంలో ఆదివారం శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసిన కంబదూరు జడ్పీటీసీ గుద్దెళ్ళ నాగరాజు, తిమ్మాపురం గ్రామ సర్పంచ్ సంధ్యా హరినాథ్ మర్రి మాకులపల్లి సర్పంచి బాపూజీ, తదితర వైకాపా కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## అంకారావుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జెఎన్టియు విశ్వవిద్యాలయంలో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ అంకారావు మొగిలికి అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎక్సామినేషన్ , ఇంటర్ నేషనల్ ఎక్స్ లెన్స్ కంపెనీ వారు ఇంటర్ నేషనల్ ఇన్స్పిరేషనల్ టీచర్స్ అవార్డు -2025 (ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు) ను అందజేశారు. ఈ సందర్భం గా డాక్టర్ అంకారావు మొగిలి మాట్లాడుతూ యూనివర్సిటీ ఉపకులపతి హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య యస్. కృష్ణయ్య , ఓఎస్డి టు విసి ఆచార్య ఎన్. దేవన్న ప్రోత్సాహం వలనే అవార్డు వచ్చినదని తెలిపారు. అవార్డు రావడంతో డాక్టర్ ఎం అంకారావు కు ఉపకులపతి , రిజిస్ట్రార్ , ఓ ఎస్ టి టు విసి యూనివర్సిటీ డైరెక్టర్లు, కళాశాల ప్రిన్సిపాల్ , వైస్ ప్రిన్సిపాల్ , బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో
# విజయోత్సవ ర్యాలీ

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పాటు చేయబడి విజయదశమికి నూరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉత్సవాలలో భాగంగా మన కళ్యాణదుర్గంలో ఆదివారం ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి మధుకర్ మాట్లాడుతూ భారత దేశంలో ఒక ప్రముఖ స్వచ్ఛంద సామాజిక సంస్థ. దీనిని 19205లో బలి రామ్ హెగ్డే వార్ మహారాష్ట్ర లోని నాగపూర్ పట్టణంలో స్థాపించారు. ఈ సంస్థ దేశభక్తి, సామాజిక ఐక్యత, సేవాభావం, హిందూ సంస్కృతి పరిరక్షణ ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుంది. ఆర్ఎస్ఎస్ సభ్యులను స్వయం సేవకులని పిలుస్తారు. వీరు ప్రతిరోజు శాఖ అనే సమావేశంలో పాల్గొని వ్యాయామాలు, శరీరక శిక్షణ, దేశభక్తి గీతాలు, సామాజిక చర్చలు నిర్వహిస్తారు. ఈ శిక్షణ ద్వారా వ్యక్తి శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా బలపడతారు. ఆర్ఎస్ఎస్ సంస్థకు అనుగుణంగా అనేక సంస్థలు




పనిచేస్తున్నాయి. విశ్వభారతి వనవాసి కళ్యాణ్ భారతీయ మజ్దూర్ సంఘ్ వంటివి అనుబంధ సంస్థలు ఉన్నాయి. ఈ సంస్థలు సమాజంలోని విద్య ఆరో గ్యం గ్రామీణ అభివృద్ధి సేవా కార్యక్రమాలలో చురుకుగా ఉంటాయి. ప్రకృతి వైపరీత్యాలు వరదలు భూకంపాలు వంటి సందర్భాల్లో స్వయం సేవకులుగా ముందుండి సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, కళ్యాణ్ దుర్గం పట్టణ అధ్యక్షులు దేవరాజు, తలారి సోము, కుందుర్పి బిజెపి నాయకులు బాలకృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖలో
# అనధికారిక వ్యవహారం

**సబ్ స్టేషన్ లలో ఆపరేటర్లు కాస్త విద్యుత్ శాఖకు సంబంధించి ఉన్నతాధికారుల డ్రైవర్లు**

**ఆపరేటర్లు లేక ఆయా సబ్ స్టేషన్లలో తీవ్ర అవస్థలు**

**జీతం అక్కడ విధులు డ్రైవర్గా**

**వారికి వస్తున్న జీతాలను కాజేస్తున్నట్లు ఆరోపణలు**

**అనంతపురం జిల్లా టౌన్ మేజర్ న్యూస్ :** విద్యుత్ శాఖలో అనధికారిక వ్యవహారాలు, ఆపరేటర్ల సమస్యలు, డ్రైవర్లుగా పనిచేస్తున్న ఉద్యోగుల జీత వివాదం తాలూకు సమగ్ర కథనం కింద అందిస్తోంది. అనధికారిక వ్యవహారాలు, డ్రైవర్ వ్యవహారంవిద్యుత్ శాఖలో ఇటీవల కొంతమంది సబ్ స్టేషన్ ఆపరేటర్లు ఉద్యోగ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నత అధికారుల డ్రైవర్లుగా పని చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది అనధికారికంగా జరిగే వ్యవహారం. ఆపరేటర్లు తమ నైతిక బాధ్యతలు పక్కన పెట్టుకుని, సబ్ స్టేషన్ల మాన్‌పవర్ తగ్గిపోవడంతో పనిచేయాల్సిన చోట డ్రైవర్ పనులు చేస్తున్నారు. జీతం, దుర్వినియోగ ఆరోపణలుఈ డ్రైవర్ పనులకు ఆపరేటర్ ఉద్యోగ జీతాన్ని పూర్తిగా లేదా తగ్గింపుతో ఇస్తున్నారని, ఆయా దగ్గర ఉన్న అధికారులు కొంత భాగాన్ని కాజేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇదే విషయంపై ఉద్యోగ సంఘాలు, స్థానిక మీడియా ద్వారా పలుమార్లు వినతులు చేశారు. కొందరు జీతం పూర్తిగా పడకపోవడం వల్ల




తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సబ్ స్టేషన్ల కార్యకలాపాలపై ప్రభావం ఆపరేటర్లు లేకపోవడం వల్ల సబ్ స్టేషన్లలో మౌలిక సేవలు ప్రభావితం అవుతున్నాయి. మానవ వనరుల కొరత వల్ల ఉదయపు, రాత్రి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. ప్రజలకు వెంటనే స్పందించే లక్ష్యం తీరక పోతోంది. అవినీతి ఆరోపణలు,అధికారులుఇటీవల విద్యుత్ శాఖలో ఉన్నతాధికారులపై అక్రమాస్తుల దొంగదారి, లంచాలు తీసుకోవడం వంటి ఆరోపణలు ఎక్కువవుతున్నాయి. అవినీతి నిరోధక శాఖ అధికారులు హైదరాబాదులోని ప్రముఖ అధికారులు, వారి బంధువుల ఇళ్లపై సోదాలు నిర్వహించారు. సుదీర్ఘ విచారణలో కొంతమందిపై అక్రమాస్తుల నిర్మాణం, ప్రభుత్వ భూముల దుర్వినియోగంపై ఆధారాలు బయటపడ్డాయి. ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాలు ు అందరూ కలిసి స్పందించాల్సిన అవకాశం ఉంది. విద్యుత్ శాఖ పాలనలో పారదర్శకత, నియమ నిబంధనలు వేగంగా అమలు చేయకపోవడం వల్ల ఇలాంటి అనధికారికాలు, దుర్వినియోగాలు పెరుగుతున్నాయి

## రాష్ట్రీయ స్వయంసేవక్ 100 సంవత్సరాలు
## పూర్తి చేసుకున్న సందర్భంగా..

### కూడేరులో ఘనంగా విజయదశమి ఉత్సవం

**కూడేరు మేజర్ న్యూస్:** రాష్ట్రీయ స్వయం సేవక్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కూడేరు గ్రామంలో ఘనంగా విజయదశమి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్.జి ముఖ్య అతిథిగా రిటైర్డ్ టీచర్ ఆవిలికొండ వెంకటేష్ ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుకర్ జి మాట్లాడుతూ పరమపూజనీయలైన కేశవరావు బలిరాం హెడ్గేవర్ వారి పూర్వీకులు హైదరాబాద్ నుండి నాగపూర్ కి వలస పోయారు, అతి చిన్న వయసులోనే ప్లేగు వ్యాధితో తల్లితండ్రులు ఇద్దరు మరణించారు, అతి చిన్న వయసులోనే తన స్వశక్తి మీద కాస్త డబ్బులు సంపాదించి కొని మెడిసిన్ చేశారు అని, 1917, 1918 సంవత్సరంలో స్వదేశీ ఉద్యమాలు తరవాత లోకమాన్య తిలక్, లాలా లజపతి రాయ్ మొదలైన జాతీయ నాయకులు అంతా అరెస్ట్ అయ్యారు,ఆ సమయంలో ఉద్యమం స్థబ్బత ఏర్పడింది ,హెడ్గేవర్ చిన్న తనం నుంచే బ్రిటిష్ వాళ్ళ ఎదురు నిలబడి స్వరాజ్యం కోసం ఉద్యమాలు చేసేవారు, ఐతే వారు గమనించింది ఏమిటంటే కేవలం కనిపించిన వారి వెంటా వెళ్ళి ఉద్యమాలు చేస్తున్నారు, తప్ప సరైన విధానం కాదని, నిద్రపోయిన హిందువులును మేల్కొనాలంటే ముందుగా వారిలో దేశభక్తి, ఐక్యత తీసుకురావాలని వారు నిర్ణయం తీసుకొని 1925 లో విజయదశమి రోజు నాగపూర్ లో 10 మందితో రాస్త్రీయ స్వయం సేవక్ స్థాపించారు,ఆ రోజునుంచి ఈరోజు వరకు ఆర్ఎస్ఎస్ దేశానికి వెలకట్టలేని సేవలు చేసింది, ఎంతో మంది ఆర్ఎస్ఎస్ నీ ఇబ్బంది పెట్టి దేశంలో మూడు సార్లు ఆర్ఎస్ఎస్ నీ నిషేధం చేశారు, చివరకి రాస్త్రీయ స్వయం సేవక్ సేవలు చూసి నిషేధం ఎత్తివేయడం జరిగింది. శతాబ్దాలు తరబడి దేశ సేవే ప్రథమ లక్షం అని ఏకైక నినాదంతో ఆర్ఎస్ఎస్ దేశానికి సేవ చేస్తోంది అని, దేశానికి ఎప్పుడు ఆపద వచ్చినా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వెన్నెముక గా నిలిచింది. ఇది ఒక నిస్వార్థ సేవ, నిశ్శబ్ద త్యాగాలు గాదా,1965లో ఇండోబిపాక్ యుద్ధంలో డిల్లీ లో పౌర



సహాయం కావచ్చు, 1977 ఆంధ్రప్రదేశ్ తుపానులో 2 లక్షల 40 వేల మందికి దుస్తులు పంపిణీ కావచ్చు, 1979 లో మచ్చ ఆనకట్టు విపత్తులో 12 వేల కుటుంబాలకు సహాయం కావచ్చు,ప్రతి సారి సంఘ్ ముందు నిలిచింది, సేవలు చేసింది. 2001 గుజరాత్ భూకంపంలో 25 వేల మంది సైనికులు 3500 మంది పైగా మృతదేహాలు వెలకితీశారు. 2013 ఉత్తరాఖండ్ వరదల్లో 9లక్షల 80 వేల మందికి భోజనం అందించారు, 2018 కేరళ వరదల్లో 75 వేల 600 మందిని రక్షించారు.కోవిడ్ 19 సమయంలో 118 కేర్ సెంటర్ ఏర్పాటు చేసి,2619 మంది దహన సంస్కారాలకు సహాయం అందించారు.గుర్తింపును ఆశించకుండా కేవలం సేవ చేస్తూ సంగ్ ముందుకు సాగింది. 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విమర్శలు వస్తున్న పట్టించుకోకుండా నిరంతరం తమ సేవను జాతికి అంకితం చేస్తున్న రాష్ట్రీయ స్వయం సేవకుని గుర్తిద్దాం మనస్ఫూర్తిగా వందనాలు తెలియజేద్దాంఅంటూ ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, చిరంజీవి రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఆంజనేయులు, రఘునాథ్ రెడ్డి, అశోక్ రెడ్డి, నాగేంద్ర, నాగరాజు, ప్రదీప్ స్థానిక బిజెపి నాయకులు మండల అధ్యక్షులు నాగరాజు, కే మల్లోబులు, నారాయణపురం రామాంజనేయులు, కొర్రకోడు గోపాల్, మనోహర్, చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పెద్ద ఎత్తున స్వయం సేవకులు, స్థానికులు పాల్గొన్నారు.

# పేదల ప్రాణాలు.. గాలిలో దీపాలు....

▸▸ మొదటి పేజీ తరువాయి

చర్యలు చేపట్టారు. కానీ ప్రస్తుతం అధికారం చేపట్టిన ఉన్నతాధికారి రోగుల ప్రాణాలకు లెక్క లేకుండా చేసి కేవలం అందులో పది బెడ్లు మాత్రమే పట్టే విధంగా చర్యలు చేపట్టారు. దీంతో పేదల ప్రాణాలకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఏ మాత్రం లెక్క చేయడం లేదనేది నిదర్శనంగా మారిపోయింది.

ఈ సంగతి అటువంటి ప్రస్తుతం అందుబాటులో ఉన్న అత్యవసరం విభాగంలో కేవలం 18 బెడ్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. వాటిలో కూడా కేవలం అంటే కేవలం 6 బెడ్లు మాత్రమే ఆక్సిజన్ అందుబాటులో ఉంది. సాధారణంగా అత్యవసర వైద్య విభాగంలో పూర్తిస్థాయిలో ఆక్సిజన్ అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టాల్సిన అధికార యంత్రాంగం వాటిపై చర్యలు తీసుకోవడం లేదు. ప్రస్తుతం ఆక్సిజన్ అందుబాటులో ఉన్న ఆరు బెడ్లలో కూడా మూడు బెడ్లలో గంట లేఖ ఒకటిన్నర గంటలసేపు మాత్రమే ఆక్సిజన్ వస్తుంది. అందులో కూడా ఎప్పుడు ఆక్సిజన్ ఆగిపోతుందో అక్కడ ఉన్న సిబ్బందికి కూడా తెలియని దౌర్భాగ్యమైన పరిస్థితి కొనసాగుతోంది. ఇంతటి నిర్లక్ష్యపు వ్యవహారం కొనసాగుతున్న ప్రస్తుతం ఉన్న ఉన్నతాధికారులు మాత్రం వాటిని తీవ్ర నిర్లక్ష్యంతో తమకు పట్టని అధికార వ్యవహారమని తీవ్ర నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. వారి తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**రాష్ట్ర మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి**

జిల్లాలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాతో పాటు బీసీ సంక్షేమ శాఖ మంత్రి అందుబాటులో ఉన్న జిల్లా అయినప్పటికీ కనీసం సీజన్ లేని బెడ్లు అత్యవసర వైద్య విభాగంలో



ఉంటే పట్టించుకోని అధికార యంత్రాంగం పై ఎలాంటి చర్యలు లేకపోవడంతో మరింత దౌర్భాగ్యమైన పరిస్థితి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కనిపిస్తోందని విమర్శిస్తున్నారు. ఇందుకు నిదర్శనం రాష్ట్ర మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న వారు ఆసుపత్రికి విచ్చేసిన వీరు కేవలం వారిని తప్పుదోవ పట్టించడం తప్ప ఏమీ చేయరని విమర్శిస్తున్నారు. ఆసుపత్రిలో వైద్య సేవలు మరింతగా దిగజారి పోతున్న ఉన్నతాధికారులు జిల్లా యంత్రాంగం కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితి మరింత దిగజారిపోతోంది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న అత్యవసర వైద్య విభాగంలో పెద్ద సంఖ్యలో ఆక్సిజన్ అందుబాటులో ఉండే బెడ్లను అందుబాటులోకి తీసుకురావాలని పెద్ద ఎత్తున కోరుతున్నారు. ఏదైనా జరగరానిది జరిగితే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంటుందని తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మొద్దు నిద్రపోతున్న అధికార యంత్రాంగం తమ మొద్దు నిద్రను వీడి రోగులకు సకాలంలో వైద్యం అందించండి అంటూ కోరుతున్నారు.

# 7న మహర్షి వాల్మీకి జయంతోత్సవం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మహర్షి వాల్మీకి జయంతోత్సవం ఈనెల 7న జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారి కుష్బుకొఠారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 గంటల నిముషాలకు పాతూరు విద్యుత్ కార్యాలయ సమీపంలోని మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలతో నివాళులు, ఉదయం 10:30 గంటలకు రుద్రంపేట బైపాస్‌లోని వాల్మీకి కళ్యాణ మండపంలో వాల్మీకి జయంతోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు కుష్బు కొఠారి తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, వాల్మీకి సంఘాల నాయకులు, ప్రజలు హాజరై జయప్రదం చేయాలని ఆమె కోరారు.

# యువకుడు అదృశ్యం

**-పురుగుల మందు తాగుతున్నానని మిత్రునికి వీడియో పంపిన వైనం -తల్లిదండ్రుల ఫిర్యాదుతో అదృశ్యం పై కేసు నమోదు**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండలంలోని పాలచర్ల గ్రామానికి చెందిన అట్టె మాలమ్మ అట్టే లింగమయ్య దంపతులకు ముగ్గురు కుమారులు ఒక కుమార్తె సంతానం. వీరిలో చిన్న కుమారుడైన అట్టే పోతులయ్య ఈనెల నాలుగవ తేదీన పొలంలోకి వెళు తున్నాను అని చెప్పి ఇంటికి తిరిగి రాలేదని ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో తమ కుమారుడు అదృశ్యమ య్యాడని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అట్టే పోతులయ్య తల్లిదండ్రులు మాట్లాడుతూ పొలానికి వెళుతున్నాను అని చెప్పి తమ కుమారుడు ఇంటికి రాలేదని అదే రోజు తన సెల్ఫోన్లో పురుగుల మందు తాగుతున్నాను అని సెల్ఫీ వీడియో తీసుకుని అతని మిత్రుడు నార్పల మండలం నాయన పల్లి క్రాస్ కు చెందిన గురవ రమేష్ అనే అతనికి వీడియో పంపించాడని అప్పటినుండి మొబైల్ ఫోన్ ఆఫ్ చేసుకున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ శ్రీ హర్ష తెలిపారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక



**అనంతపురం, మేజర్ న్యూస్ :** పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ అనంతపురము ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురము జిల్లా స్థాయి ఈత పోటీలు ధరూర్ స్విమ్మింగ్ అకాడమీ ఈత కొలనులో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు ఉమ్మడి అనంతపురము జిల్లాల నుండి దివ్యాంగ క్రీడాకారులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. జూనియర్, సబ్ జూనియర్, సీనియర్ విభాగాల్లో ఫ్రీ స్ట్రోక్, బ్యాక్ స్ట్రోక్, బట్టర్ ఫ్లై పోటీలు నిర్వహించారు. ఈ పోటిల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన క్రీడాకారులను ఈనెల 12 న ఏలూరులో జరుగబోయే రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటిల్లో పాల్గొంటా రని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు గారు తెలిపారు ఈ కార్యక్రమంలో ధరూర్ స్విమ్మింగ్ అకాడమీ నాయుడు గారు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పారా స్పోర్ట్స్ అసోసియే షన్ జిల్లా ఉపాధ్యక్షులు అధ్యక్షులు శివప్ప గారు, కార్యదర్శి శ్రీనివా సులు గారు తదితరులు పాల్గొన్నారు. **గెలుపొందిన క్రీడాకారులు 1. బాలాజీ, 2. చిన్న, 3. రిషి రెడ్డి, 4. శ్రీనివాస్, 5. నాగేష్ మరియు 6. మోహన్ కృష్ణ.** వీరందరూ ఈ నెల 12వ తారీకు ఏలూరులో జరిగే రాష్ట్రస్థాయి 7వ పారా స్విమ్మింగ్ పోటీ లకు ఎంపికయ్యారు.

# వివాహ శుభకార్యాలకు హాజరైన బడుగు బలహీన వర్గాల నేత, స్థానికుడు జీకే కృష్ణమూర్తి



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పద్మావతి కళ్యాణ మండపంలో జరుగుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు రెవన్న కుమార్తె దివ్యశ్రీ వెడ్స్ ప్రవీణ్ ల వివాహానికి బడుగు బలహీన వర్గాల నేత, స్థానికుడు బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణింద్ర, వైసీపీ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు నాగిరెడ్డి పల్లి రామాంజినేయులు, మాజీ కన్వీనర్ శివన్న యాదవ్, నరసింహ, వీరేష్ యాదవ్ లు ఉన్నారు.

# రామదండు కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేస్తాం



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరి లోనూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించేందుకు ప్రతి ఆదివారం నిర్వహి స్తున్న శ్రీరామ దండు కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఆది వారం శివనగర్ లోని బండి బాబు నివాసంలో 43 వ వారం శ్రీరామ దండు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయమైన మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు నేటితరం మర్చిపోతుందని ఇలాంటి తరుణంలో మా వంతు బాధ్యతగా ప్రతి ఆదివారం ఒక హిందువు ఇంటిలో శ్రీరామ దండు కార్యక్రమాన్ని నిర్వహించి ఆధ్యాత్మికతను పెంపొందిస్తున్నామని భవిష్యత్తులో శ్రీరామ దండు కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ దండు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# జూదరుల అరెస్ట్

**రూ. 18,450/- నగదు స్వాధీనం**



ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని గొడశలపల్లి శివారులో ఆదివారం పేకాట ఆడుతున్న 9 మంది జూదరులను అదుపు లోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ. 18,450/- నగదు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమో దు చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఎస్సై మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా జూదం, మట్కా, పేకాట స్థావరాలు నిర్వాహ కులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజలు జూదంకు అలవాటేయి వ్యసనాల ముసుగులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని పేకాట రాయలకు సూచించారు. ఈ దాడులలో పోలీసులు రంగారెడ్డి, నాగరాజు, రామాంజ నేయులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుడు గూబనపల్లి నాగరాజును పరామర్శించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతున్న వైసీపీ నాయకుడు గూబనపల్లి నాగరాజును మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య పరామర్శించారు. కళ్యాణదుర్గం పట్టణంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న నాగరాజుని పార్టీ నాయకులతో కలిసి తలారి రంగయ్య పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరంగా పలు జాగ్రత్తలు తీసుకోవాలని నాగరాజుకు తలారి రంగయ్య సూచించారు. పరామర్శించిన వారిలో వివిధ రూరల్ కన్వినర్ గోళ్ళ సూర్యనారాయణ, సుధీర్, తాలూకా ఎస్సి సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, ఎంపీపీ మారుతమ్మ ఆంజనేయులు, స్థానిక వైసీపీ నాయకులు బిక్కి హరి, షేక్షావలి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న తలారి రంగయ్య



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలు వివాహ వేడుకల్లో మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆదివారం పాల్గొన్నారు. పట్టణంలోని గోవిందరాజులు కళ్యాణమండపంలో వైయస్సార్సీపి వాణిజ్య విభాగ జిల్లా అధ్యక్షులు రేవన్న కుమార్తె వివాహ వేడుకల్లో మాజీ ఎంపీ తలారి రంగయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మండల పరిధిలోని ఆయ్యంపల్లి గ్రామంలో రమేష్, మాళలిక ఈ వివాహ వేడుకల్లో కార్యకర్తలతో కలిసి తలారి రంగయ్య పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఈ వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎంపీ తలారి రంగయ్యకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తిప్పేస్వామి బిక్కి హరి తదితరులు పాల్గొన్నారు.




# అక్కడంతా ఫ్రాడ్!!

ఆ సీనియర్ అసిస్టెంట్

## శాఖల ఏర్పాటు పై ప్రభుత్వ లక్ష్యం ఏమంటే..

ఎటువంటి ఆసరా లేని వారు నిరాశ్రయులు తల్లిదండ్రులు వదిలేసిన శిశువులు ఎవరి చేతిలోనైనా మానభంగాని గురైన వారిని చేరదీసి వారిలో మనోధైర్యం కల్పించి మంచి భవిష్యత్తును కల్పించేందుకు గత ప్రభుత్వం శిశు సంక్షేమ శాఖ అనుబంధంగా వన్ స్టాప్, సఖి, ఐసిపిఎస్, సెంటర్లను నూతనంగా ఏర్పాటు చేసింది. నిరాశ్రయులలో మార్పు తెచ్చి సమాజంలో వారు కూడా ధైర్యంగా బతికేలా చేయడం వారి విధి. ఇందుకోసం మంచి అనుభవం పరిజ్ఞానం గల సిబ్బందిని ఏర్పాటు చేయాలని జిల్లా శిశు సంక్షేమ శాఖను ప్రభుత్వం ఆదేశించింది. ఇలా ఒక్కో శాఖపరమైన విధి విధానాలకు సైతం నియమితులైన ఉద్యోగులు వారి పరిధిలోని తన అనుభవం ద్వారా పరిష్కరించి నిరాశ్రయులు కోరుకున్న మేరకు ఆశ్రయం కల్పించాల్సి ఉంటుంది. .

- పేరుకే వన్ స్టాప్... అక్రమాల్లో నాన్ స్టాప్ సెంటర్
- ఉద్యోగ నియామకాల్లో అనర్హులకే అందలం
- అనుభవాల (ఎక్స్పీరియన్స్) సర్టిఫికెట్లు సృష్టించి...
- దొడ్డి దారిన నియామకాలు?
- ఒక్కో పోస్టుకు రూ.3 లక్షల పైగా వసూళ్లు
- కీలక పాత్ర. పోషించిన జిల్లా ఐసిడిఎస్ శాఖలోని సీనియర్ అసిస్టెంట్

శ్రీసత్యసాయి జిల్లాప్రతినిధి/పుట్టపర్తి మేజర్ న్యూస్:

శ్రీసత్యసాయి జిల్లా స్త్రీ శిశు సక్షేమ శాఖకు అనుబంధంగా వెలసిన మరో శాఖల పేర్లు వినగానే పెద్దల నోట వచ్చే ఓ సామెత గుర్తుకు రాక మానదు. వడ్డించేవాడు మనోడు అయితే ఏ బంతిలో కూర్చుంటే నేమి అనేది పెద్దలు పేర్కొనే ఆ మాట అక్షరాలా నిజం చేస్తోంది ఆ శాఖ. గత ప్రభుత్వ హయామ్ లో నిరాశ్రయులు, నిర్భాగ్యులు, తల్లిదండ్రులు వదిలేసిన చిన్నారుల ఆపన్న హస్తం కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసింది. ఈ శాఖను జిల్లా ఐసిడిఎస్ అనుబంధ శాఖ ఏర్పాటు చేసి ఉద్యోగ నియామకారులను సైతం చేపట్టింది. అయితే ఈ ఉద్యోగ నియామకాల్లో భారీగా అవినీతి అవకతవకలు చేసుకోవడంతో దొడ్డి దారిన నియామకాలు చోటు చేసుకున్నట్లు విమర్శలు సర్వత్ర వ్యక్తమవుతున్నాయి. ఈ ఉద్యోగ నియామకాలన్నీ. శిశు సంక్షేమ శాఖను శాసిస్తున్న సీనియర్ అసిస్టెంట్ కనుసన్నల్లో సాగినట్లు ఆ శాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. అర్హులను మొండి చేయి చూపి అనర్హులకు ఉద్యోగాలు దక్కించడం వెనుక కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. ఈ నియామకం ద్వారా ఒక్కొక్కరి నుంచి రూ. 3 లక్షల దాకా దండుకున్నట్లు ఆ శాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇలా దొడ్డి దారిన నియమితులైన వారిలో అధిక భాగం ఆ సీనియర్ అసిస్టెంట్ బంధువులు సన్నిహితులు వారి కుటుంబ సభ్యులే ఉండడం గమనార్హం.



### నకిలీ ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్లపై విచారణ జరిపితే...

ఉద్యోగం పొందిన వారిలో అత్యధికలు నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందినట్లు ఆ శాఖ వర్గీయులు ఆరోపిస్తున్నారు. వీటిపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించి విచారిస్తే కానీ అసలు నిజం బయటపడని పరిస్థితి ఉంది.

### ఫేక్ ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ సృష్టించి..

జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అనుబంధంగా వెలసిన వన్ స్టాప్, సఖి, ఐసిపిఎస్ సెంటర్ల ద్వారా గత ప్రభుత్వంలో దాదాపు 30 నుంచి 35 మందిని నూతనంగా ఉద్యోగ నియామకాలు చేపట్టారు. ఈ శాఖల్లో ఉద్యోగం పొందాలంటే కచ్చితంగా అనుభవ సర్టిఫికెట్ కచ్చితంగా ఉండాలి. అయితే ఇక్కడ నియమిత్రాలు అయిన వారిలో అధిక భాగం మందికి ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ లేనట్లు స్పష్టంగా తెలుస్తోంది. అందుకు ఆ సీనియర్ అసిస్టెంట్ తనకు అనుకూలంగా ఉండే వారి చేత ఫేక్ సర్టిఫికెట్ సృష్టించి మొత్తం తతంగాన్ని నడిపినట్లు విశ్వసినీయ సమాచారం. తనకు అనుకూలంగా ఉండే ఓ ఇంజనీరింగ్ కాలేజీని సైతం ఎన్నుకొని అక్కడే కంప్యూటర్ ద్వారా పరీక్షలు నిర్వహించినట్లు సమాచారం. ఇలా తమకు అనుకూలంగా ఉండేవారికి ఆన్సర్ సీటు కూడా ముందే ఇచ్చి పరీక్షలు రాయించినట్లు కూడా శాఖ ద్వారా తెలుస్తోంది. ఇలా ఉద్యోగ నియామకాల ద్వారా కోటి రూపాయలు దాకా వసూలు చేసినట్లు సమాచారం.

### విభేదాలతో బయటకు వచ్చిన సఖి సెంటర్?...

వన్ స్టాప్ సెంటర్ ప్రారంభం నుంచి సఖి సెంటర్ అందులో మిళితమై పని చేస్తూ ఉండేది. వారి మధ్య విభేదాలు తీవ్రస్థా యిలో తలెత్తినట్లు తెలుస్తోంది. వీరిపై ఆ శాఖను పర్యవేక్షించే ఉన్నతాధికారిని సీరియస్‌గా పరిగణిం చడంతో చేసేది లేక ఆ సంస్థను కొత్తచెరువులో ఖాళీగా ఉన్న జిల్లా ఇరిగేషన్ కార్యాలయంలో వారం రోజుల క్రితం ప్రారంభించినట్లు తెలుస్తోంది. వారి మధ్య విభేదాలు తలెత్తడంతో నిరాశ్రయులకు ఏం చేస్తారో వారికే తెలియాలి మరి.

### అధిక భాగం ఆ ఉద్యోగులంతా వాళ్లవారే నా?

వన్ స్టాప్, సఖి, ఐ సి పి ఎస్ సెంటర్లకు ఉద్యోగులుగా నియమితులైన వారిలో అత్యధికులు ఆ సీనియర్ అసిస్టెంట్ వర్గానికి చెందిన వారు కావడం చూస్తుంటే నియామకాలన్నీ దొడ్డి దారిన జరిగాయున్నది తేటతెల్లమవుతుంది. ఐసిడిఎస్ లో డ్రైవర్ గా పనిచేస్తున్న ఓ వ్యక్తి కుమారునికి ఉద్యోగం దక్కింది. ఈ వ్యక్తి బీటెక్ చదివినట్లు తెలుస్తున్న ఎటువంటి ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ మాత్రం లేనట్టు తెలుస్తోంది. ఓ మహిళ అటెండర్ కుమారునికి, ఓ అంగన్వాడి వర్కర్, ఓ ఆయా వారి ఉద్యోగాలను వదిలేసి సెంటర్లో చేరినట్లు తెలుస్తోంది. సీనియర్ అసిస్టెంట్ అత్యంత సన్నిహితుడు అనంతపురం కార్యాలయంలో పనిచేస్తున్న ఓ వ్యక్తి సమీప బంధువుకు ఏకంగా మేనేజర్ పోస్టు సమర్పించినట్లు తెలుస్తోంది. . సీనియర్ అసిస్టెంట్ చిన్నాన్న కొడుకు కూడా ఇందులో ఉద్యోగం పొందినట్లు తెలుస్తోంది.

### స్టేషనరీ, ఫర్నిచర్ వంటి వాటి లోనూ దోచుడే...

కొత్త ఏర్పాటు వల్ల ఈ సంస్థలకు సూది పిన్ను నుంచి టేబుల్ కంప్యూటర్ వరకు స్టేషనరీ తో పాటు వివిధ వస్తువులు తప్పనిసరి. అయితే ప్రభుత్వ నిబంధనల మేరకు డిసి ఎంఎస్ ద్వారా కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అయితే అక్కడ నకిలీ బిల్లులు సృష్టించి భారీ ఎత్తున చేతివాటం ప్రదర్శించిన తెలుస్తోంది. ఎటువంటి బిల్లు లేకపోయినా నాసిరకం స్టేషనరీ టేబుళ్లు కంప్యూటర్లను ఏర్పాటు చేసి భారీ ఎత్తున నిధులను గోల్మాల్ చేసినట్లు సమాచారం. ఇప్పటికే టీవీ, కంప్యూటర్ తో పాటు పలు వస్తువులు నాసిరకం కారణంగా కొన్ని పని చేయకపోగా కొన్ని అప్పుడే పగిలిపోయినట్లు తెలుస్తోంది. ఇందులో కూడా లక్షలాది రూపాయలు ఆ సీనియర్ అసిస్టెంట్ దొబ్బేసినట్లు ఆ కార్యాలయంలోని గుసగుసలు వినిపిస్తున్నాయి.




# చర్యలు శూన్యం..

## కర్ర పెత్తనంపై నోరు మెదపని అధికార యంత్రాంగం




- అనధికారిపై ఎందుకంత ప్రేమ ఒలకబోస్తున్నారు
- అనధికారికి వత్తాసు పలుకుతున్న ఉన్నతాధికారులు
- వారి తీరుపై విమర్శిస్తున్న కిందిస్థాయి ఉద్యోగులు
- జిల్లా కలెక్టర్ ను కలిసేందుకు సిద్ధమవుతున్న సిబ్బంది
- సమాన పనికి సమాన వేతనం సమాన నిబంధనలు వర్తింపజేయాలని డిమాండ్

అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న అనధికారిక వ్యవహారంపై సర్వత్రా విమర్శలు వెలువెత్తు తున్నాయి. శానిటరీ ఇన్స్పెక్టర్కు బదులుగా అతని భార్య విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆమె కిందిస్థాయి ఉద్యోగులపై పెత్తనం చెలాయిస్తున్న వ్యవహారం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదేవిధంగా కిందిస్థాయి ఉద్యోగులపై రెగ్యులర్ ఉద్యోగులని కాంట్రాక్ట్ మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులని విభజన చేసి విధుల పట్ల వివక్ష చూపుతున్న నేపథ్యంలో ఏమిటి వివక్ష అనే వ్యవహారం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరిటె ఒడెంట్, ఆసుపత్రికి సంబంధించిన ఆర్లు ఎంఓ కనీసం నోరు మెదపకపో వడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. సంబంధిత ఆనాధికారి వారికి పెద్ద మొత్తంలో మామూళ్లను మూట చెప్పడం తో ఈ వ్యవహారంలో వారు నోరు మెదపకుండా ఉన్నారని విమర్శిస్తున్నారు. గతంలో సంబంధిత సానిటరీ ఇన్స్పెక్టర్ విధులు నిర్వహించడం లేదని కడప ఆర్డి కార్యాలయానికి సరెండర్ చేసిన నేపథ్యంలో ఒక్కసారిగా ఆయనను తిరిగి అనంతపురంలో విధులు నిర్వహించేందుకు ఎలా ఒప్పుకున్నారని ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో సంబంధిత ఉన్నతాధికారిని భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసిందని దీంతోనే ఆమె అనధికారిక వ్యవహారంపై కనీస చర్యలు తీసుకోకుం డా ఇష్టానసారంగా వ్యవహరిస్తున్న కళ్ళు మూసుకొని వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఈ వ్యవహారంలో తీవ్ర ఆగ్రహానికి లోనవుతున్న సంబంధిత కిందిస్థాయి ఉద్యోగులు జిల్లా కలెక్టర్ ను కలిసేందుకు సిద్ధమవుతున్నారు. తమ గోడు వినండి మహాప్రభువు అంటూ వేడుకుని తాము కిందిస్థాయి ఉద్యోగులమని చిన్న చూపు చూపు చూస్తూ తమకు వివక్షను చూపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కొద్దిమంది కిందిస్థాయి ఉద్యోగులు ఉన్నతా ధికారులకు ప్రతినెల మామూళ్లను అందిస్తున్న క్రమంలో వారు విధులకు హాజరు కాకపోయినా, వారు మద్యం మత్తులో విధులకు హాజరవుతున్న సంబంధిత అధికార యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తమను మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడుతున్నారు. ఈ విధానంలో తాము అనేక శోభకు గురవుతున్నామని దీంతో జిల్లా కలెక్టర్ ను కలిసి తమ గోడును వినిపించి తమకు న్యాయం చేయండి అంటూ కోరుకోవాలని వారు సిద్ధమవుతున్నట్లుగా సమాచారం. ఈ వ్యవహారంలో ఉన్నతాధికారులు కూడా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ సంబంధిత అనధికారికి ఎందుకింత ప్రేమ చూపుతున్నారనేది అర్థం కాని ప్రశ్న ఉత్పన్నమవుతోంది.



# బెల్టు షాపు కావాలా నాయనా..

## మామూళ్లు ఇచ్చుకో... లేదంటే వేలం పాడుకో

### ఇది రాయదుర్గం నియోజకవర్గ ఎక్సైజ్ అధికారుల తీరు

### బెల్టు వ్యాపారం కోసం లైసెన్స్ షాపు నుండి మామూళ్లు వసూలు

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** పట్టణంలో గాని, గ్రామాల్లో గాని బెల్టు షాపు పెట్టలానుకున్నావా నాయనా... అయితే మామూళ్లు ఇచ్చుకో... లేదంటే బెల్టు షాపు కోసం వేలం పాడుకో... అది కూడా మీ మండల నాయకులు అనుమతితోనే అనే రీతిగా ఉంది ఎక్సైజ్ అధికారుల పనితీరు. పట్టణంతో పాటు నియోజకవర్గం వ్యాప్తంగా రాయదుర్గం, కణేకల్లు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలోని ఆయా మండలాలు, గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు వెలిసినా... సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు వీరెత్తినట్లు .... కాదు కాదు... తమకేమీ తెలియదన్నట్లు వ్యవహరిస్తున్నారు. అంతే కాకుండా మా పరిధిలో అలాంటివి జరగడం లేదు. మేము నీతిమంతులం అని చాటే ప్రయత్నం చేస్తున్నారు. ఇంకా ఎవరైనా బెల్టు షాపులు అరికట్టాలని కోరితే ఎక్కడున్నాయి? మాకు కనబడనివి మీకు కనబడుతున్నాయా? చూపిస్తావా? అంటూ ఎదురు ప్రశ్నలు కురిపిస్తున్నారు. ఇంకా ముందుకెళ్లి బెల్టు షాపుల గురించి సమాచారం ఇచ్చిన వారి పేర్లను మద్యం షాపు నిర్వాహకులకు చెప్పి తమ మామూళ్ల భక్తిని చాటుకుంటున్నారు. లేదంటే రాజకీయనాయకుల పేరు చెప్పి భయపెట్టే యత్నం చేస్తున్నారు.

**బెల్ట్ వ్యాపారం కోసం మామూళ్లు :** పట్టణంలో గాని, మండలాల్లో గాని లైసెన్స్ షాపుల పరిధిలో బెల్టు షాపులు నిర్వహించుకోవాలనుకుంటే లైసెన్స్ షాపు నిర్వాహకులు ఎక్సైజ్ అధికారులకు ప్రతినెలా మామూళ్లు ఇచ్చుకోవాల్సిందే. ఇవ్వని వారిపై కావాలని కక్ష గట్టి కేసులు నమోదు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి నెలా మాముళ్లు ఇస్తే మీ ఇష్టం వచ్చిన విధంగా అమ్ముకోండి అంటూ ఉదారత చూపుతున్నారని విమర్శలు న్నాయి. రాయదుర్గం ఎక్సైజ్ పరిధిలో పట్టణం, రూరల్, గుమ్మగట్ట, డి.హీరేహాళ్ మండలాల పరిధిలో మొత్తం 10 లైసెన్స్ షాపులు ఉన్నాయి. కణేకల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాల్లో మొత్తం 5 లైసెన్స్ షాపులున్నాయి. ఈ స్టేషన్ల పరిధిలో బెల్టు వ్యాపారం చేసుకోవడం కోసం ప్రతి షాపునుండి నెలనెలా మామూళ్లు వసూలుచేస్తున్నట్లు కొంత మంది షాపు నిర్వాహకులే చెప్పడం శోచనీయం. ఇంత వసూలు చేసినా .. ఎక్సైజ్ అధికారులు కొంతమంది షాపు యజమానులకు ప్రాధాన్యత ఇస్తూ, మరికొంతమందిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోతున్నారు.

**24 గంటలు అమ్మకాలు :** పట్టణంలోని లైసెన్స్ షాపులతో పాటు డాబాల్లోను, బెల్టు షాపుల్లోను 24 గంటలు మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. అనుమతి పొందినా షాపులైనా.. బెల్టు షాపులైనా మామూళ్లు ఇస్తే సమయపాలన అవసరం లేదు. 24 గంటలూ వ్యాపారం చేసుకోవచ్చు. అందుకు ఉదాహరణ పట్టణంలోని కొన్ని షాపులు, పక్కనే ఏర్పాటు చేసుకున్న పర్మిట్ రూములలో 24 గంటలు మద్యం అమ్ముతారు. గ్రామాల్లోని బెల్టు షాపుల్లో కూడా ఇదే తంతు కొనసాగుతున్నా ఎక్సైజ్ అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో నిద్రావస్థ నటిస్తున్నారు.

**బెల్టు దుకాణాల కోసం గ్రామాల్లో వేలం :** గ్రామాల్లో బెల్టు దుకాణం నిర్వహించడం కోసం వేలం నిర్వహిస్తున్నా... ఎక్సైజ్ అధికారులు మాత్రం ధృతరాష్ట్రుల్లా వ్యవహరించడం శోచనీయం. రాయదుర్గం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామంలో అయితే బెల్టు నిర్వహణ కోసం ఏకంగా రూ.11 లక్షలకు వేలం పాడారంటే బెల్టు షాపుల విచ్చలవిడి ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అలాగే మరికొన్ని గ్రామాల్లో రూ.2.48 లక్షలకు, పెద్దలు, వైన్ షాపుల ఆధ్వర్యంలో నిర్వహించిన పంచాయితీలో ఓ గ్రామంలో ఇద్దరు బెల్టు వ్యాపారం చేసుకోవడం కోసం రూ.2.05 లక్షల చొప్పున మొత్తం రూ.4.10 లక్షలకు, మరొక్క గ్రామంలో రూ.3 లక్షలకు వేలం పాటలు జరిగాయంటే మద్యం దందా ఎంత జోరుగా సాగుతుందో అవగతం చేసుకోవచ్చు. ఇది కేవలం ఉదాహరణ మాత్రమే. ప్రతి గ్రామంలోను ఇదే తంతు. వేలం లేకపోతే ఇద్దరు నుండి ఐదు మంది వరకు బెల్టు నిర్వహించుకోవడానికి ఒక్కొక్కరు రూ.50 వేలు చెల్లించుకోవాల్సిందే. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు బెల్టు పై ఉక్కు పాదం మోపుతారా? లేక ఉత్తపాదం మోపి, మామూళ్లతో సరిపెట్టుకుంటారా? ముఖ్యమంత్రి ఆదేశాలు భేఖాతరు చేస్తూ... ఎక్సైజ్ శాఖలో జరుగుతున్న విచ్చలవిడితనం పై ఉన్నతాధికారులైన స్పందిస్తారా? లేదా ? అనేది వేచి చూడాలి మరి.



## ట్రాఫిక్ సమస్య నియంత్రణకు చర్యలు చేపట్టిన పట్టణ సీఐ

**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలో ట్రాఫిక్ సమస్య నియంత్రణకు చర్యలు చేపడుతున్నామని, వాహనాలను రోడ్లపై ఉంచి ట్రాఫిక్ సమస్య సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఆపై వాహనాలను సైతం సీట్ చేస్తామని పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి హెచ్చరించారు. ఆదివారం పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ పై పట్టణ సీఐ దృష్టి సాధించారు. ఆపై పట్టణ వ్యాప్తంగా ప్రధాన రోడ్లపై సీఐ పర్యటిస్తూ రోడ్లపై ద్విచక్ర వాహనాలు, ఆటోలు ఉంచి ట్రాఫిక్ సమస్య కలిగించిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ముఖ్యంగా హిందూపూర్ సర్కిల్ , అంబేద్కర్ సర్కిల్, వేమారెడ్డి సర్కిల్ , వలిసాబ్ రోడ్డు, ఇక్బాల్ సర్కిల్, జీవిమాను కూడలి ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది కలిసి ట్రాఫిక్ నియంత్రణ పై చర్ల చేపట్టారు. రోడ్డుకు అడ్డదిడ్డంగా ద్విచక్ర వాహనాలు ఉంచడం పై వాహనదారులపై సిఐ మండిపడ్డారు. నేటి నుంచి రోడ్లపై, దుకాణాల ముందు పై వాహనాలు పెట్టి ట్రాఫిక్ ఇబ్బందులకు గురి చేస్తే షాపుల యజమానులు సైతం బాధ్యత వహించాల్సి ఉంటుందని సిఐ హెచ్చరించారు. ప్రతిగా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మీ షాపుల ఎదుట వాహనాలు పెట్టకుండా వాహన దారులకు సూచించాలని సిఐ పేర్కొ న్నారు. మొదటిసారి పట్టుబడితే జరిమానా విధిస్తామని, రెండోసారి పట్టుపడితే వాహనాన్ని సీజ్ చేస్తామని సిఐ హెచ్చరించారు. పట్టణ వాసులు ట్రాఫిక్ సమస్య తో ఇబ్బందులు పడకూడదు అన్న ఉద్దేశంతో చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ బాబ్జాన్, సుమతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బత్తల హరి ప్రసాద్‌ను సన్మానించిన పూల శ్రీనివాసులు రెడ్డి



**కదిరి, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా డాక్టర్ బత్తల హరి ప్రసాద్ ను ఇటీవల మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించడం జరిగింది. ఆదివారం డాక్టర్ బత్తల హరి ప్రసాద్ ను వారి నివాసం లో వైఎస్ఆర్సిపి సీనియర్ నేత పూల శ్రీనివాసరెడ్డి పూలమాలలు వేసి, దృశ్యాలువ కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## దేశ సేవలో శత వసంతాల క్రమశిక్షణ ఆర్ఎస్ఎస్

### మంత్రి సత్యకుమార్ యాదవ్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** దేశ సమగ్రత, సార్వభౌమత్వం పరిరక్షణ, అన్ని వర్గాల వారిని క్రమశిక్షణ, దేశభక్తి, సేవా గుణం కలిగిన పౌరులుగా తీర్చిదిద్ది దేశానికి సేవలందించడానికి, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి వంద సంవత్సరాల క్రితం ఏర్పడిన నిస్వార్థ సామాజిక సేవా సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక సంఘ అని రాష్ట్ర వైద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆర్ఎస్ఎస్ శత వసంతాల వేడుక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ హిందుత్వం అంటే జీవన విధానం అని, హిందుత్వ భావనలతో డాక్టర్ కేశవరామ్ భలేరాం హెడ్గేవార్ 1925 విజయదశమి నాడు రాష్ట్ర స్వయం సేవా సంఘాన్ని కొద్ది మందితో ప్రారంభించగా, నేడు సుమారు 55 దేశాలలో రాష్ట్రీ య స్వయంసేవ సంఘం సేవలు అందిస్తోందన్నారు. దేశంలో ఎటువంటి ఉపద్రవాలు, అనుకోని ప్రమాదాలు సంభవించి ప్రజలు ఇబ్బందులు పడుతున్న, దేశ భద్రతకు విఘాతం కలిగిన రాష్ట్ర స్వయం సేవకు సంఘ కార్యక ర్తలు తమ ప్రాణాలు పణంగా పెట్టి సేవలందించడం గర్వకారణం మన్నారు. ప్రస్తుత దేశ ప్రధాని నరేంద్ర మోడీ, మాజీ ప్రధాని వాజ్పేయి, లాల్ కృష్ణ అద్వానీ, మాజీ ఉపరాష్ట్ర పతి వెంకయ్యనాయుడు, ప్రస్తుత రాష్ట్రపతి రాధాకృష్ణన్, మాజీ ఉపరాష్ట్రపతి, పలు బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు వంటి జాతి రత్నాలను దేశానికి అందించిన ఘనత ఆర్ఎస్ఎస్ ది అన్నారు. గతంలో గత ప్రభుత్వాలు రాష్ట్రీయ స్వయంసేవక్ సేవలపై నిషేధాలు విధించిన తమ సేవాభావం, దేశభక్తి, ప్రజల ఆదరాభిమానాలతో పునర్జీవనం పొంది దేశ సేవలో శత వసంతాలను పూర్తి చేసుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. దేశ విభజన సమయంలో సర్వం కోల్పోయిన వారికి అండగా నిలబడి, ప్రపంచ వ్యాప్తంగా ఎటువంటి ఉప ద్రవాలకు, ప్రమాదాలకు గురి అయిన బాధితులకు తమన్న మంటూ నిస్వార్థంగా సేవలందిస్తున్న సామాజిక సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అన్నారు,




ఆర్ఎస్ఎస్ నాయకుడైన నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశ సమగ్రత, సార్వభౌ మత్తు పరిరక్షణ, కోసం ప్రభుత్వం పాటుపడు తోందని, అన్ని రంగాల్లో స్వయం సంవృద్ధి సాధించ డానికి చేపట్టిన ఆత్మ నిర్భయ ద్వారా ప్రపంచ స్థాయిలో ఉత్పత్తులను తయారు చేసే విక్రయించడం జరుగుతుందన్నారు. గతంలో బొంబాయి దాడులు తో పాటు దేశంలో పలు ప్రాంతాల్లో దుండగులు దాడులు చేసి అమాయకుల ప్రాణాలు బలికొన్న ఎటువంటి చర్యలు చేపట్టలేదని, ప్రస్తుత నరేంద్ర మోడీ పాలనలో జరిగిన పహల్గామ్ దాడులకు బదులుగా ఆపరేషన్ సింధూర్ నిర్వహించడం జరిగిందని, అలాగే సైనికుల పై జరిగిన దాడులకు నిరసనగా సర్జికల్ స్ట్రైక్ నిర్వహించి దేశ భద్రతకు, సార్వ భౌమత్తు పరిరక్షణకు ప్రాధాన్యతని స్తున్నట్లు ప్రపంచదేశాలకు చాటడం జరిగిందన్నారు. నిస్వార్థ సేవ, క్రమశిక్షణ, దేశభక్తి, సేవా గుణం కలిగిన కార్యకర్తలు ఆర్ ఎస్ ఎస్ కు సొంతమన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ ప్రచారక్ లక్ష్మణ్ జి, ప్రాంతం విభాగం ప్రకాష్, ఎంపీపీ ఆది నారాయణ యాదవ్, సోమల ప్రకాష్, రామకృష్ణ, బిజెపి మండల అధ్యక్షుడు అంజన్ రెడ్డి, తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ కరుణప్రభాకర్, బాబి, బీజేవైఎం నాయకులు కుల్లాయప్ప, పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) యువర్స్ ఫౌండేషన్ వారు నిర్వహించిన ఉచిత ఐఓఎల్ కంటి వైద్య శిబిరమునకు విశేష స్పందన రావడం పట్ల అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి వంకదారి మోహన, క్యాంపు చైర్మన్ వై కే శ్రీనివాసులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య చికిత్సలు, ఆపరేషన్లు, కంటి అద్దాలను పేద ప్రజలకు నిర్వహించామని తెలిపారు. ఈ శిబిరంలో 82మంది కంటి రోగులు హాజరు కాగా అందులో 40మంది ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు కాచర్ల హనుమంతు జ్ఞాపకార్థం కాచర్ల కోనమ్మ కుమారుడు కాచర్ల నటరాజ్ కోడలు సౌభాగ్య వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం జరిగిందని తెలిపారు. అనంతరం దాతలను వారు ఘనంగా సన్మానించారు. ఈ కంటి వైద్య శిబిరం యువర్స్ ఫౌండేషన్ జిల్లా అంధత్వ నివారణ సంస్థ – శ్రీ సత్యసాయి జిల్లా, నేత్ర జ్యోతి కంటి ఆసుపత్రి బెంగళూరు వారి సహకారంతో నిర్వహించామని తెలిపారు. బిపి, షుగర్, గుండె జబ్బు ఉన్నవారు మామూలు ఆరోగ్య పరిస్థితిలో ఉన్న వారికి కూడా కంటి వైద్య చికిత్సలను అందించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో నేత్ర జ్యోతి హాస్పిటల్ డాక్టర్ అయూష్, పిఆర్వో రాధాకృష్ణ, డాక్టర్ బి వి సుబ్బారావు, కోటేశ్వరరావు, కౌన్సిలర్ కేత లోకేష్, రామాంజనేయులు, మల్లికార్జున, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## పరిటాల శ్రీరామ్‌కు అర్వేడుపట్నం పెదయ్య పూజలకు ఆహ్వానం



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** మండలంలోని కురుబలు, తాడిమర్రిలో జరగబోయే ప్రతిష్టాత్మకమైన అర్వేడు పట్నం పెద్దయ్య స్వామి జలది పూజ, పెద్దమ్మ, ఎల్లమ్మ సాగు పూజల కార్యక్రమానికి ప్రముఖ యువ నాయకులు, మాజీ ఎమ్మెల్యే శ్రీ పరిటాల శ్రీరామ్‌ను సాదరంగా ఆహ్వానించారు. ఆహ్వాన పత్రం అందజేత ప్రాంతీయ ప్రజల ఆరాధ్య దైవమైన పెద్దయ్య స్వామి జలది పూజలు, పెద్దమ్మ, ఎల్లమ్మల సాగు పూజలు ఈ నెల 7, 8 తేదీల్లో తాడిమర్రి మండల కేంద్రంలో పురాతన కోనేటి శివాలయం వద్ద అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో, కురుబ కుల పెద్దలు, యువకులు ఆదివారం అనంతపురంలో పరిటాల శ్రీ రామ్ నివాసంలో పరిటాల శ్రీరామ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, పూజల విశిష్టతను వివరించి, ప్రత్యేకంగా ముద్రించిన ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఆహ్వానాన్ని స్వీకరించిన పరిటాల శ్రీరామ్, కురుబల సంఘం పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. ఆచారాలు, సంప్రదాయాలను పరిరక్షించడంలో కురుబల పాత్ర అభినంద నీయమన్నారు.

## శిశు గృహంలో శిశువు మృతి

### విచారణ చేపట్టిన అధికారులు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం పట్టణం లోని శిశు సంక్షేమ శాఖ కు అనుబంధంగా ఉన్నటువంటి శిశు గృహ ములో ఈ నెల రెండవ తేదీన శిశువు మృతి చెందడం కేవలం సిబ్బంది నిర్లక్ష్యం వల్ల జరిగిందని వివిధ పత్రికలలో రావడం తో జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ కు త్రి మెన్ కమిటీ గా జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఈ బి దేవి ని, ఐసీడీఎస్ పి డి నాగమణి ని. ప్రభుత్వ ఆసుపత్రి చిన్న పిల్లల వైద్య నిపుణు లు డా రవికుమార్ ను నియమించి విచారణ కు ఆదేశించడం తో వీరు శిశు గృహం నందు విచారణ చేపట్టారు. ఇక్కడ పనిచేస్తు న్న మేనేజర్ దీప్తిని ను, సోషియల్ వర్కర్ లక్ష్మీదేవి ని, ఆయాలను, ఏ యన్ యం ను అలాగే శిశు గృహము కో ఆర్డినేటర్ శ్రీదేవి ని విడివిడిగా విచారణ చేపట్టడం జరిగింది. ఈ విచారణ అనంతరం సమగ్ర నివేదికను జిల్లా కలెక్టర్ కి పంపడం జరుగుతుందని విచారణ అధికారులు తెలిపారు.

## నేడు తుమ్మల పంచాయతీలో మంత్రి పరిటాల శ్రీరామ్ పర్యటన



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ :** ధర్మవరం మండలం పరిధిలోని తుమ్మల పంచాయతీలో సోమవారం మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ జనసేన నేత చిలక శ్రీ మధుసూదన్ రెడ్డి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన నున్నారు. తుమ్మల పంచాయతీలోని ఉదయం 09:30 నిమిషాలకు తుమ్మల గ్రామంలోని పాత పంచాయతీ ఆఫీస్ వద్ద సంస్కృతి సేవాసమితి ఆధ్వర్యంలో, వైదేహి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 10:15 నిమిషాలకు తుమ్మల గ్రామంలో నూతనంగా నిర్మించిన చేసిన రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 11:00 గంటలకు, తుమ్మల గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12:00 గంటలకు తుమ్మల గ్రామంలో ఏర్పాటుచేసిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొంటారు.

## వైభవంగా నామకరణ మహోత్సవ వేడుకలు

**అగళి మేజర్ న్యూస్** మండల పరిధిలోని కోడిపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి దివంగత కే ఎన్ జి బ్రదర్స్, సీనియర్ టిడిపి నాయకులు కే ఎన్ రమేష్ సోదరుడు ఎల్ఐసి ఏజెంట్ శ్రీనాథ్ మనవడి నామకరణ మహోత్సవ వేడుకలు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ సన్నిధిలో ఆదివారం వైభవంగా జరిగింది. ఈ వేడుకలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జెడ్పిటిసి ఉమేష్,పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి కే ఎన్ జి బ్రదర్స్ కుటుంబీకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తో పాటు అగళి మండల జెడ్పిటిసి ఉమేష్,అగళి మండల నాయకులు కన్వీనర్ తిప్పే స్వామి,మాజీ సింగల్ విండో అధ్యక్షుడు ఇరిగేపల్లి శ్రీనివాస్,క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి జయప్ప, మండల బీసీ సెల్ అధ్యక్షుడురాజగోపాల్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు రాజగోపాల్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూతరాజు, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రిని కలిసిన ఎస్పి సతీష్ కుమార్

**- జిల్లా శాంతి, అభివృద్ధి కోసం సమిష్టి కృషి అవసరం**
**- మంత్రి సత్యకుమార్ యాదవ్**



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సతీశ్ కుమార్ ఆదివారం ధర్మవరం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి, జిల్లాలో ప్రజా సేవా కార్యక్రమాలు, భద్రతా వ్యవస్థ బలోపేతం, ప్రజలతో పోలీసు శాఖ మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు వ్యవస్థ ప్రజలకు మరింత చేరువగా ఉండాలని, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సామరస్య వాతావరణం నెలకొల్పే దిశగా అధికారులు కృషి చేయాలని మంత్రి సూచించారు. ం సత్యసాయి జిల్లా అభివృద్ధి, ప్రజా భద్రతా వ్యవస్థలు పరస్పర సహకారంతో ముందుకు సాగితేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. కొత్తగా నియమితులైన తమరు ప్రజలతో స్నేహపూర్వక ధోరణిలో వ్యవహరించి, న్యాయపరమైన, బాధ్యతాయుతమైన విధానాలతో జిల్లా భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తారని నమ్ముతున్నాను అని పేర్కొన్నారు. జిల్లా శాంతి భద్రతల పరిరక్షణలో అన్ని శాఖల మధ్య సమన్వయం ఎంతో అవసరమని మంత్రి గుర్తుచేశారు. అదే సమయంలో ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడంలో పోలీసు శాఖ సానుకూల పాత్ర పోషించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరయ్యారు.

## అర్వేడు పట్నం పెద్దయ్య స్వామి జలధి పూజకు మంత్రికి ఆహ్వానం



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** తాడి మర్రిలో ఈ నెల 7, 8 తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహించనున్న అర్వేడు పట్నం పెద్దయ్య స్వామి జలది పూజ, పెద్దమ్మ, యల్లమ్మ సాగు పూజ మహోత్సవాలకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ ను కురుబల సంఘం నాయకులు అదివారం ఆహ్వానించారు. కురుబల సంఘం పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ధర్మవరంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, పూజా కార్యక్రమ వివరాలను మంత్రికి వివరించి, ఉత్సవాలకు తప్పక హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. . మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. కురుబల సంఘం పెద్దలు, నాయకులు తనపై చూపిన ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు..

## హాకీ పోటీలలో రాణించిన క్రీడాకారుడికి సన్మానం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అండర్ 14, అండర్ 17, రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంటులో ఎంపిక కావడంతోపాటు, ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 549మార్కులు సాధించి గుంటూరులోని మాస్టర్ మైండ్స్ జూనియర్ కళాశాలలో జూనియర్ ఇంటర్ ను చదువుతున్న గ్రంధే వెంకట అభిషేక్ ను ఆదివారం స్థానిక మార్కెట్ యార్డులో జరిగిన వనవిహారిని కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య, దేవాలయ కమిటీ చైర్మన్ పిన్ను శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఏడాది దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా చివరి రోజున స్థానిక మార్కెట్ యార్డులో వన విహారిని కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ఇటీవల జరిగిన పదవ తరగతి, ఇంటర్మీడియట్, క్రీడలు, ఇతర ఉన్నత చదువులలో అత్యున్నత స్థానాలను సాధించిన ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. తదనంతరం స్థానిక మార్కెట్ యార్డ్ చైర్మన్ అంబటి అరుణశ్రీ ని ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తో పాటు, మున్సిపల్ కమిషనర్ సాయికృష్ణ, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్ కుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం వాటి అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించాలి

### ఆర్‌విఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి

**కదిరి, మేజర్ న్యూస్ :** ఈనెల 7వ తేదీన వాల్మీకి మహర్షి జయంతి వేడుకల ను రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు వాల్మీకి బోయ రాష్ట్రా అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఆయన స్వగృహం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో బంగారు కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈనెల 7న వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గ్రామ గ్రామాన, మండలం, ప్రతి నియోజకవర్గం, జిల్లాలలో పెద్ద ఎత్తున వాల్మీకి జయంతి మహోత్సవాలను నాయకులు, అభిమానులు, వాల్మీకులు నిర్వహిం చాలని పిలుపు నిచ్చారు. వాల్మీకుల ఆరాధ్య దైవం, అలాగే నేటి ప్రపంచానికి మార్గదర్శి రామాయణ గ్రంథాన్ని అందించిన మహనీయులు,



వాల్మీ కి మహర్షి అని, అన్ని వర్గాలకు కావాల్సిన యుగ పురుషుడు అంటూ కొనియాడారు. ఈ సమావేశం లో రాష్ట్ర జాయింట్ కార్యదర్శి దొనకొండ ఆనంద్, అధికార ప్రతినిధి మేకల శివప్రసాద్, రాయల సీమ జిల్లాల అధ్యక్షుడు ముద్దుల చిన్న నరసింహులు, మహిళా విభాగం రాయలసీమ జిల్లాల ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు ప్రమీల, కదిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలుగా ఫియర్ లెస్ జట్టు..



**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర పట్టణ పరిధిలో గల గౌడన్నహళ్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దసరా సెలవుల లో భాగం గా..నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ముగిశాయి. టోర్నమెంట్లో ఫియర్ లెస్, మరియు పవర్ స్ట్రైకర్ జట్లు తలపడగా ఫైనల్ మ్యాచ్ లో ఫియర్ లెస్,జట్టు విజేతగా నిలిచింది. విజేతలకు ఆదివారం రోజు గ్రామ ప్రజలు మరియు నిర్వాహకులు తదితరుల ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు.

## విజయవాడలో జరిగే ఫ్యాప్టో ధర్నాను విజయవంతం చేయండి..




**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య అక్టోబర్ 7న విజయవాడలో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్ఆర్ టిఏ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఏకీకృత సర్వీస్ రూల్స్, బోధ నేతర కార్యక్రమాలు, ఇతర విద్యారంగ సమస్యలతో పాటు ఆర్థికపరమైన ప్రయోజనాల సాధన కొరకు అక్టోబర్ 7న విజయవాడ ధర్నా చౌక్ నందు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాకు వైఎస్ఆర్ టిఏ శ్రీసత్యసాయి జిల్లాశాఖ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ,ధర్నా విజయవంతం చేయాలని వైఎస్ఆర్టిఏ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పివి రమణారెడ్డి,లీలా ఇంద్రప్రసాద్ లు తెలిపారు.

## రైలు కిందపడి ఇద్దరు ఆత్మహత్య

**కదిరి, మేజర్ న్యూస్ :** నల్లచెరువు మండల పరిధిలోని వేర్వేరు సంఘటనలలో ఇద్దరు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే ఎస్సై బాలకృష్ణ తెలిపారు. అల్లుగుండు కు చెందిన కుళ్లాయప్ప కొన్ని సంవత్సరాల క్రితం భార్యతో విడిపోయి ఒంటరిగా ఉంటున్నారు. కుళ్లాయప్ప కు ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. కుళ్లాయప్ప(40) శని వారం అర్ధరాత్రి రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు గల కారణాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా నల్లచెరువు మండలం కేంద్రానికి చెందిన జైథున్ బీ (65) కి కొడుకు, కూతురు ఉన్నారు. జైతున్ బీ వృద్ధాప్య లో ఉన్నందున కొడుకు దగ్గర కొన్ని రోజులు, కూతురు దగ్గర కొన్ని రోజులు ఉంటూ జీవించేది. ఈ క్రమంలో ఈ మధ్య మానసిక స్థితి సరిగా ఉండక పోవడం తో మనస్థాపం చెంది రైలుకింద పడి ఆదివారం ఆత్మహత్య చేసుకుంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు రైల్వే ఎస్సై బాలకృష్ణ తెలిపారు.

## వైయస్సార్సీపి సీఈసీ సభ్యులు వైటీ ప్రభాకర్ రెడ్డికి ఘన సన్మానం

**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి సీఈసీ సభ్యులు వైటి ప్రభాకర్ రెడ్డిని ఆదివారం తన నివాసం వద్ద వైఎస్ఆర్సిపి తాలూకా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు నరసింహ నాయకుల తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు నాయకులు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి సీఈసీ సభ్యులుగా పార్టీ అధిష్టానం నియమించడంతో ప్రభాకర్ రెడ్డికి వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మూడో వార్డ్ వైసిపి సీనియర్ నాయకులు ఎస్ బాబు, లక్ష్మి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



## జల హారతి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

### - ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.




**మడకశిర మేజర్, న్యూస్:** మండల పరిధిలోని మణురు గ్రామ చెరువు వద్ద సోమ వారం హంద్రీనీవా కాలువ ద్వారా వస్తున్న కృష్ణా జలాలకు నిర్వహిస్తున్న జల హారతి కార్యక్రమానికి నియోజకవర్గం లోని ప్రజలు, రైతులు, మహిళలు, తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామీ సూచించారు.

## నారాయణ పాఠశాలలో స్కాలర్షిప్ ఆటిట్యూడ్ టెస్ట్



**హిందూపురం మేజర్ న్యూస్ :** నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో హిందూపురంలో విజయవం తంగా నిర్వహించారు, నారాయణ స్కాలర్షిప్ ఆప్టిట్యూడ్ టెస్ట్ దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న నారాయణ ఇన్స్టిట్యూషన్స్ నిర్వహించిన నారాయణ స్కాలర్షిప్ ఆప్టిట్యూడ్ టెస్ట్ పరీక్ష విజయవంతంగా ముగిసింది. విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడం, భవిష్యత్ విద్యా ప్రగతికి సరైన దిశ చూపడం, మరియు వారికి వివిధ స్కాలర్షిప్ అవకాశాలను అందించడం ఈ పరీక్ష ప్రధాన ఉద్దేశం. పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు నారాయణ సంస్థ ఆధ్వర్యంలో స్కాలర్షిప్‌లు, ఉచిత కెరీర్ గైడెన్స్, అలాగే ప్రత్యేక అడ్మిషన్ ప్రయోజనాలు కల్పించబడతాయని నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఏ.జి.ఎం రమేష్ బాబు, ప్రిన్సిపాల్స్ రాజేష్, ప్రభాకర్, పరిపాలన అధికారి ముత్యాలన్న, నవీన్ తదితరులు మాట్లాడుతూ, విద్యార్థుల సామర్థ్యాన్ని గ్లోబల్ స్థాయిలో ప్రతిఫలింపజేయడానికి నారాయణ సంస్థ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని. ఈ పరీక్ష భవిష్యత్ లక్ష్యాలను నిర్ధారించుకునే గొప్ప వేదిక అన్నారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలి" అని తెలిపారు. 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఈ పరీక్షలో పాల్గొనే వీలు కల్పించబడింది. రిజిస్ట్రేషన్ వివరాలు మరియు ఫలితాలు నారాయణ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయనీ తెలిపారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్.

### - పట్టణ సిఐ నగేష్ బాబు.



**మడకశిర మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద పట్టణ సీఐ నగేష్ ఆధ్వర్యంలో ఫోక్సో కేసులలో అదేవిధంగా ఇతర కేసులలో గతంలో నిందితులుగా ఉన్న రౌడీషీటర్లను పిలిపించి వారికి ఆయన కౌన్సిలింగ్ ఇచ్చారు.. ఈ సందర్భంగా సిఐ నాగేష్ బాబు మాట్లాడుతూ, ప్రతి ఆదివారం నిందితులు పోలీస్ స్టేషన్ కు రావాలన్నారు. మహిళలపై ఎలాంటి అఘాయిత్యాలు పునరావృతం కాకుండా జాగ్రత్తగా ఉండాలని ఆయన నిందితులను హెచ్చరించారు. మహిళలపై నేరం చేసే వారిపై రౌడీ షీట్స్ ఓపెన్ చేసి నిత్యం నిఘా ఉంచడం జరుగుతుందని, మరల నేరం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అటువంటి నేరస్తుడిని అలవాటు పడిన నేరస్తుడిగా పరిగణించి న్యాయస్థానంలో శిక్షలు కఠినంగా పడే విధంగా చూస్తామన్నారు. నిందితులు ఇప్పటికైనా వారి ప్రవర్తన మార్చుకుని మహిళలను గౌరవిస్తూ, చట్టబద్ధమైన జీవితాన్ని గడపాలని సిఐ నగేష్ బాబు నిందితులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ముత్యాలప్ప, స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ ధర్నాను జయప్రదం చేయాలి

### గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలపై ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఈనెల 7వ తేదీన విజయవాడ ధర్నా చౌక్లో వేలాది మంది ఉపాధ్యాయులతో నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి గుజ్జల శివయ్య మరియు దేగావత్ రవీంద్రనాథ్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఏర్పడి అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన పిఆర్సీ సకాలంలో డిఏలు బోధనేతర కార్యక్రమాలను తప్పించడం, ఆర్థిక బకాయిలు చెల్లింపులు వంటివి ఇస్తామని ఇవాళ కూటమి ప్రభుత్వం ఏర్పడి16 నెలలు గడుస్తున్నా ఆర్థిక పరమైన ఏ నిర్ణయాలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయ సంఘాల విద్యా రంగ, ఆర్థిక సమస్యలపై చర్చించి పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామనీ.. దసరా కానుకగా కూటమి ప్రభుత్వం ఒకటి డి ఏ అన్న ఇస్తుంది అని ఎదురుచూసిన వేతన జీవులకు ప్రభుత్వం మొండి చేయి చూపించిందని రవీంద్రనాథ్ దుయ్యబట్టారు.

## టిడిపి కన్వీనర్ జయచంద్ర మాతృ మూర్తి మృతి

### నివాళులర్పించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల టీడీపీ కన్వీనర్ జయచంద్ర మాతృమూర్తి శివమ్మ మృతి చెందారు. అంత్యక్రియలకు పుట్ట పర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. మృతురాలు శివమ్మ భౌతికాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతురాలు శివమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. జయచంద్ర, రాజశేఖర్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి దేవుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నారు. ఎమ్మెల్యే, మాజీ మంత్రి వెంట మండల కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## మహిళ హెూమ్ గార్డ్ ఆత్మహత్యాయత్నం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పోలీస్ స్టేషన్ నందు మహిళ హెూమ్ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న ప్రియాంక ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. యామకులాగుట్ట పల్లి సమీపంలో వస్మాయల్ ను కూల్ డ్రింకులో కలుపుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. విషయం తెలుసుకొన్న పోలీసులు గోరంట్ల ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యం అనంతరం హిందూపూర్ ఆసుపత్రి కీ తరలించడం జరిగింది.

# ప్రయాణికులు ఫుల్.. బస్సులు నిల్

## ప్రయాణికులతో కిక్కిరిసిన ప్రయాణ ప్రాంగణం గంటల తరబడి వేచి చూసినా రాని బస్సులు

**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణం లోగల ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది, అనంతపురం, బెంగళూరు, పుట్టపర్తి, కదిరి లతో పాటు సుదూర ప్రాంతాలకు ఇక్కడి నుండి ప్రయాణికులు ప్రయాణించి తమ గమ్యస్థానాలను చేరుకుంటుంటారు, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని అమలు పరచడంతో మహిళా ప్రయాణికులతో రద్దీ పెరిగింది, బస్సులు మాత్రం పెరిగిన దాఖలాలు లేవు, తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రయాణికులు, విద్యార్థులు గంటలపాటు బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది, అంత సమయం వేచి ఉన్నప్పటికీ బస్సు స్థానానికి రాకమునుపే ప్రయాణికులు అందులో ఎక్కి కూర్చోవడంతో స్టాప్ లోకి వచ్చే సమయానికి పూర్తిగా నిండిపోయి



వస్తున్నాయి, కొన్ని బస్సులను స్టాండ్ లోని పాయింట్ వద్ద పెట్టకుండా నేరుగా వెళ్ళిపోతుండడం ప్రయాణికులను కాస్త ఇబ్బందికి గురవుతున్నారు, బస్టాండ్ మొత్తం ప్రయాణికులతో కిక్కిరిసిపోయి ఉండడం, బస్సులోకి ఎక్కేటప్పుడు వృద్ధులు, పిల్లలు ఇబ్బంది పడ్డారు, దాదాపు రెండు గంటల పాటు ప్రయాణికులు వేచి ఉన్న గోరంట్ల, కదిరి వైపు వెళ్లే బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు కాస్త అసహనానికి గురయ్యారు, మరి వీటి పైన సంబంధిత అధికారులు దృష్టి పెట్టి ప్రయాణికులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలను కల్పిస్తారా లేదా అని వేచి చూడాలి.

## రాయదుర్గం పట్టణంలోని

# మూడిళ్లలో చోరీ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలోని గ్యాస్ గోడౌన్ ఏరియాలో శనివారం రాత్రి మూడిళ్లలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. బాధితులు తెలిపిన మేరకు శ్రీరాం చిట్స్ లో మేనేజర్ గా విధులు నిర్వహించే జబీఉల్లా కుటుంబసభ్యులతో కలిసి ఎంగేజ్ మెంట్ ఫంక్షన్ కు కర్ణాటక లోని చెళ్లికెర కు వెళ్లి, రాత్రి అక్కడే ఉన్నారు. ఆదివారం ఉదయం వచ్చిన ఆయన గేటుకు తాళాలు తీసి ఉండడంతో అనుమానం కలిగింది. తలుపు కూడా బార్లా తెరిచిఉండడంతో అనుమానం కలిగింది. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలోని వస్తువలన్నీ చెల్లాచెదురైనట్లు తెలిపారు. బీరువాలో ఉంచిన రూ.50 వేల నగదుతో పాటు 20 గ్రాముల బంగారు, 350 గ్రాముల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లినెట్లు తెలిపారు. ఆ ఇంటి పక్కనే మేస్త్రీ భాష కూడా కణేకల్లులో ఫంక్షన్ ఉండడంతో కుటుంబసభ్యులతో కలిసి వెళ్లారు. ఉదయం చోరీ జరిగిన విషయాన్ని తెలుసుకుని వచ్చి, ఇంట్లో పరిశీలించగా ఐదు గ్రాముల కమ్మలు, 50 గ్రాముల వెండి ఆభరణాలతో పాటు రూ.50 వేలు చోరీకి గురైనట్లు తెలిపారు. ఆ రెండిళ్ల పక్కనే హిజ్రాలు ఉంటున్న ఇంట్లోకి కూడా దొంగలు చొరబడ్డారు. అయితే వారెవరూ లేకపోవడంతో ఎంత మేర చోరీ జరిగిందనేది తెలియరాలేదు. మూడిళ్లలో చోరీ జరగడంతో ఆ కాలనీ వాసులతో పాటు పట్టణ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. చోరీ విషయం తెలుసుకున్న ఆర్బన్ సీఐ జయానాయక్ సంఘటనా స్థలంలో పరిశీలించారు. నిఘా ఉంచి చోరీకి పాల్పడిన దొంగలను పట్టుకుంటామని చెప్పారు. ఎవరైనా ఇల్లు వదిలి వేరే ఊర్లకు వెళ్లే సమయంలో పోలీసులకు సమాచారం ఇస్తే నిఘా ఉంచుతామని, కావున ప్రజలు కూడా సహకరించాలని సూచించారు.

## ఘనంగా 47వ ఉరుసు మహోత్సవ వేడుకలు

- దర్గా అధ్యక్షులు నాసిర్ అహ్మద్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొత్తపేటలో రైల్వేటేషన్ ఎదురుగా గల ఆ స్థానా ఏ హజరత్ మహబూబ్ సుబహాని రహం వారి 47వ ఉరుసు మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఈ నెల మూడవ తేదీ నుండి 5వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు నాసిర్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి రోజు గంధమును ఎక్కించడం జరిగిందని, రెండవ రోజు ఉరుసు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించామని, ముగింపు రోజున జిహారత్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ ఉరుసు కార్యక్రమానికి ఎంతో మంది దాతలు విరాళం ఇచ్చి విజయవంతం చేసినందుకు పేరుపేరునా వారు ధన్యవాదాలు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి కూడా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్న పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు, హిందూ, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సైపుల్లా స్మారక ట్రోఫీ విజేత ఆర్డిటి జట్టు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల కేంద్రం జూనియర్ బాయ్స్ హై స్కూల్ మైదానంలో ఆదివారం జరిగిన సైపుల్ల స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేత ఆడిట్ జట్టు కైవసం చేసుకుంది. గత వారం రోజులుగా ఈ టోర్నమెంటులో 36 టీంలు పాల్గొన్నాయి ఫైనల్ లో కొండాపురం జట్టు ఆర్డిటి జట్టు ఆదివారం తలపడగా ముందుగా టాస్ గెలిచి కొండాపురం జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది ఆడిటి జట్టు నీ బ్యాటింగ్ కి ఆహ్వానించింది. ఆర్డిటి జట్టు 12 ఓవర్లో ఐదు వికెట్లను నష్టానికి 123 పరుగులు చేసింది. తర్వాత విన్నింగ్ ని ప్రారంభించిన కొండాపురం జట్టు 12 ఓవర్లో 9 వికెట్ల నష్టానికి 98 పరుగులు చేసి పరాజయం పాలైంది. విన్నర్ ఆర్డిటి జట్టుకు పిఈటి గోపాల్ రెడ్డి మరియు సీనియర్ క్రీడాకారులు నబిషా సర్మాస్ మోహన్ చేతుల మీద బహుమతులు అందుకున్నారు. మణికంఠ సాయి నితీష్ రాజశేఖర్ టోర్నమెంట్ సభ్యులు అందజేశారు. మొదటి విన్నర్ కు రూ.20వేలు, రన్నర్ కు రూ.10వేలు అందించారు.



## బాధితుడిని పరామర్శించిన తలారి రంగయ్య

**కంబదూరు, మేజర్ న్యూస్ :** ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న చెన్నంపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు లోకేష్ ను మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య పరామర్శించారు. పరామర్శించిన వారిలో స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

సూర్య
www.suryaa.com
వాక్ ఇన్ ఇంటర్వ్యూ..
సబ్ ఎడిటర్లు కావలెను..
తెలుగు భాషపై పట్టుండి..
కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉన్న
సబ్ ఎడిటర్లు కావలెను.. సీనియార్టీకి మొదటి ప్రాధాన్యత
కల్పించడం అయినది..
సంప్రదించండి..
రీజనల్ మేనేజర్,
6301107116
నేటి దినపత్రిక సూర్య,
స్థానిక కార్యాలయం,
ఆదిమూర్తినగర్, లిటిల్ ఫ్లవర్
స్కూల్ వద్ద, అనంతపురము

## శిశుగృహ పసికందు మృతి బాధాకరం

-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..
ఈ ఘటనపై త్రీమెన్ కమిటీని ఏర్పాటు చేసాం..
బాధ్యులపై తప్పక చర్యలు ఉంటాయి.. : జిల్లా కలెక్టర్..



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్** అనంతపురం శిశుగృహ పసికందు మృతి బాధాకరమని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. ఈ ఘటనపై త్రీమెన్ కమిటీని ఏర్పాటు చేసామన్నారు. కమిటీలో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఐసిడిఎస్ పిడి నాగమణి, జిజిహెచ్ పీడియాట్రిక్ హెచ్ఓడి సభ్యులుగా త్రీమెన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వెంటనే త్రీమెన్ కమిటీ విచారణ చేసి సమగ్ర నివేదిక అందజేయాలని ఆదేశించామన్నారు. త్రీమెన్ కమిటీ నివేదిక ఆధారంగా బాధ్యులపై తప్పక చర్యలు ఉంటాయన్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయిలో ఎప్పటికప్పుడు సమీక్ష చేయడం జరుగుతోందన్నారు.





# గురువులను గౌరవిద్దాం

## -మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసే గురువులను గౌరవించాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవ సలహాదారు,మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ తెలియజేశారు.జెవివి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సంగమేష్ నగర్ లోని జెవివి ఆఫీస్ లో జరిగిన అంత ర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ విద్య వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ(యునెస్కో) అక్టోబర్ 5ను ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం గా పేర్కొన్నదని,1994 నుండి క్రమం తప్పకుండా ఈ దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా 100కు పైగా దేశాల్లో జరుగుతుందని అన్నారు."విద్యలో పరివర్తన ఉపాధ్యాయులతో ప్రారంభమవుతుంది"అనే విషయాన్ని యునెస్కో తెలిపిందని ఆయన అన్నారు. జ్ఞానమందించి,ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చేసే కృషి వెలకట్టలేనిదని అయితే ప్రస్తుతం ఉపాధ్యాయులను గౌరవించే తీరు మారుతుందని ఇది మంచి పరిణామం కాదని ఆ వృత్తికి గౌరవం ఇవ్వాల్సిందేనని ఆయన తెలియజేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధ్యాయులను విద్యా బోధనకు కాకుండా ఇతర పనులకు కేటాయించడం ఎక్కువ అవుతుందని దీనివల్ల విద్యార్థులకు సరైన న్యాయం జరగడంలేదని జెవివి జిల్లా




నాయకులు అర్జున్ నాయక్ తెలియజేశారు. విద్యార్థులను భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఎక్కువ సమయం బోధనలోనే కృషి జరగాలని అలా జరగకపోతే సమాజానికి నష్టం వాటిల్లుతుందని ఆయన తెలియజేశారు.జెవివి జిల్లా అధ్యక్షుడు కె.పి.చిత్తప్ప అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్.ఎం.బాషా,జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ పి.ప్రసూన,ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు నాయకులు కెంచా లక్ష్మీనారాయణ, నాగరత్న, శ్రీనివాసరావు, గాంగేనాయక్, రామచంద్రుడు, తిరుపాలు, రామిరెడ్డి, రామకృష్ణ, రాఘవేంద్ర, ప్రసాద్ రెడ్డి,ముత్యాలు, మారెన్న తదితరులు పాల్గొన్నారు.



## మొలక వేముల లిఫ్ట్ ఇరిగేషన్ ను సందర్శించిన ఏపీ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఏపీ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం సత్యసాయి జిల్లా లోని ముదిగుబ్బ మండలం మొలకల వేముల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుని ఆయన సందర్శించారు. రూ. 1.47 కోట్ల అంజనా తో 150 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే ఈ ప్రాజెక్టు పనులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని.. ఈ విషయాన్ని ఏపీ ఎస్ఐడిసి ఇరిగేషన్ చైర్మన్, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లి పనులు త్వరగా పూర్తయ్యేలా కృషి చేస్తానని పత్తి చంద్రశేఖర్ అన్నారు.



# వైసీపీ నుండి టిడిపిలోకి చేరిక

**అమరాపురం మేజర్ న్యూస్ :** మడకశిర పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో అమరాపురం మండలం హేమావతి పంచాయితీ గొల్ల మారనపల్లి గ్రామానికి చెందిన నాయకులు కిరణ్ కుమార్, శివన్న, రంగనాథ్ లు వైసీపీ కి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి మరియు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు నియోజకవర్గ వ్యాప్తంగా చేస్తున్న అభివృద్ధిని చూసి, పార్టీ అభివృద్ధి కోసం వారి ఆదేశాలను పూజా తప్పకుండా పాటిస్తూ పార్టీ అభివృద్ధికి పాటు పడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, గొల్ల మారన్న పల్లి రామచంద్రప్ప, పంచాయతీ అధ్యక్షుడు తిప్పజ్జ, మండల ప్రధాన కార్యదర్శి బాట నాగరాజు, మాజీ ఎంపీటీసీ శివకుమార్, డీలర్ తిరుమలేష్, క్లస్టర్ ఇంచార్జ్ కృష్ణమూర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ గౌడ రంగప్ప, వివో ఏ రంగనాథ తదితరులు పాల్గొన్నారు.



# ఇష్టం వచ్చినట్లు చెట్లు నరుకుతాం

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హాలుకూరు గ్రామంలో సాయంత్రం 6 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ప్రతిరోజు ట్రాక్టర్ నందు అమరాపురం రోడ్డు హాలుకూరు నందు, మహదేవపుర రోడ్డు నుంచి విపరీతమైన ట్రాక్టర్ల ద్వారా ప్రతిరోజు విచ్చలవిడిగా చెట్లను నరుకుతూ వ్యాపారం విచ్చలవిడిగా జరుగుతోంది. కనీసం ట్రాక్టర్లకు అనుభవస్తులైన డ్రైవర్లను కూడా నియమించకుండా చిన్నపిల్ల డ్రైవర్ మార్చి రోడ్డు భద్రత నియమాలు పాటించకుండా ట్రాక్టర్ల లోడ్లతో వెళుతుంటే ప్రయాణికులు మరియు గ్రామస్తులు ప్రాణ భయంతో బిక్కుమంటున్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు స్పందించి పర్యావరణాన్ని కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి వారిని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, జిల్లా అధికారులు స్పందించి ప్రత్యేకంగా అమరాపురం నందు ఒక చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని హాలుకూరు గ్రామస్తులు ఈ ఫోటోలను తీసి పోస్ట్ చేయడం జరిగినది. ఇందుకు స్పందించి మడకశిర రేంజ్ ఆఫీసర్లు స్పందించాలని డిమాండ్ చేశారు.

## శ్రీ ఋష్యశృంగ స్వామి కొండపైకి

# రహదారి ఏర్పాటు చేయండి





**శింగనమల,మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో అతి పురాతనమైన అతి పవిత్రమైన శ్రీ ఋష్యశృంగ మహాముని కొండపైకి సీసీ రోడ్డు లేదా తారు రోడ్డు ఏర్పాటు చేయాలని భక్తాదులు వేడుకుంటున్నారు.భారతదేశవ్యాప్తంగా ఋష్యశృంగ మహాముని స్వామికి మూడో,నాలుగో అశ్రమాలు ఉంటే అందులో ముఖ్యమైనది శింగనమల కొండపై వెలసిన ఋష్యశృంగ మహాముని ఆశ్రమం అతి ముఖ్యమైనదని భక్తాదులు తెలియజేస్తున్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది ప్రజాప్రతినిధులు మారినా కొండపైకి రహదారి ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణ చర్యలు చేపట్టి సీసీ రోడ్డు లేదా తారు రోడ్డు ఏర్పాటు చేస్తే పుణ్యక్షేత్రంగా ఏర్పాటు అవుతుందని భక్తాదులు తెలియజేస్తున్నారు. ఈ ప్రదేశంలో శ్రీ ఋష్యశృంగ మహాముని స్వామి జన్మించినట్లు ఇక్కడ తపస్సు ఆచరించినట్లు పురాణ ఇతిహాసాలు తెలియజేస్తున్నాయి.శింగనమల మండల కేంద్రానికి అతి సమీపంలో 2000 అడుగుల ఎత్తులో శ్రీ ఋష్యశృంగ మహాముని కొండపై ఆయన వెలిసి ఉండడం మరియు 2 వేల అడుగుల ఎత్తులో అక్కడ అక్కమ్మ గారి కోనేరులో నిత్యం నీరు ఉండడం ఆ జలమును అతి పవిత్రంగా చూసుకొని తీర్థంగా సేవించడంతో పాటు ఇంటికి తీసుకెళ్లడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. శ్రీ ఋష్యశృంగ మహాముని స్వామి కోనేటిలో స్థానమాచరించి ఇక్కడ ఋష్యశృంగ మహాముని పూజలు నిర్వహించి అనంతరం పక్కనే ఉన్న శివుడికి, ఆంజనేయస్వామికి, అక్కమ్మ గార్లకు పూజలు నిర్వహించడం అనవాయితిగా వస్తోంది.అతి పురాతనమైన ఈ ప్రదేశానికి రహదారి ఏర్పాటు చేస్తే ప్రతిరోజు వందలాది మంది భక్తాదులు స్వామివారిని దర్శించుకునే భాగ్యం కలుగుతుందని భక్తాదులు కోరుతున్నారు.

# టీడీపీ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సరస్వతి మృతి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** టిడిపి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మృతి టిడిపి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సరస్వతి(62) మృతిచెందారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సరస్వతి ఆదివారం అస్వస్థత కు గురవడంతో కుటుంబ సభ్యులు బెంగళూరుకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. ఈమె గత 2020సం లో మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి తరపున 9వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొందారు.సరస్వతి మృతి తెలుకున్న మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రతినిత్యం వార్డ్ లో ప్రజా సమస్యల పరిష్కరిస్తూ, వార్డ్ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తారని తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు.అలాగే సరస్వతి మృతి పట్ల టిడిపి కౌన్సిలర్స్ సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు. సరస్వతి అందరితో సౌమ్యంగా, ఆత్మీయంగా మాట్లాడేవారని తెలిపారు.



# టీబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని 21వ వార్డు టైలర్స్ కాలనీలో ప్రభుత్వాసుపత్రి నందు నాలుగో విడత టీబి రోగులకు మంగళవారం పౌష్టిక ఆహార పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి 21 వ వార్డు కౌన్సిలర్ హుస్సేన్ భాష హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వైద్యుల తో కలిసి టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కి ట్లును పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీబి రోగికి జబ్బు నయం కావాలంటే సరైన సమయంలో మందులు వాడుతూ పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా జబ్బు నయమవుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలోవైద్యులు సౌందర్య, సునీల్ కుమార్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.